# ఆన్‌లైన్ మోసాలకు గురికావొద్దు




సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ

కొల్లాపూర్: విద్యార్థులు, యువత ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కొల్లాపూర్ ఎస్ఐ హృషికేష్ సూచించారు. శనివారం కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రామిక వికాస కేంద్రం, చిల్డ్రన్స్ ఇండియా ఫాండేషన్ ఆధ్వర్యంలో 'ఆన్‌లైన్ సేఫ్టీ మరియు పిల్లల లైంగిక దోపిడీ' అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఎస్ఐతో పాటు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వై.లక్ష్మణ్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ మాట్లాడారు. ఆన్‌లైన్‌లో జరిగే మోసాల గురించి వివరించారు. సెల్‌ఫోన్లలో వచ్చే అశ్లీల వీడియోలకు దూరంగా ఉండాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా మనిషి ఔన్నత్యాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 100, 1098, 1930 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వివరించారు.

# సామాజిక మాధ్యమాల లో లైంగిక దోపిడీలను అరికట్టాలి.. - చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ రావు..









జనం న్యూస్ మార్చ్ 25 : కొల్లాపూర్ నియోజకవర్గం: కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో ఆన్లైన్ సేఫ్టీ మరియు పిల్లల లైంగిక దోపిడీ అనే అంశాల పై యూత్ అంబాసిడర్స్ కు అవగాహనా కార్యక్రమం ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డా " లక్ష్మణ్ రావు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్. కొల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ హృషి కేష్ సి ఐ ఫ్ ప్రతినిధి కొండన్న పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాక్ డౌన్ తరువాత పిల్లల చేతికి ఫోన్ లు ఇవ్వడం ద్వారా వారు ఫోన్ లో చదువు తో పాటు అనేక యాప్ లు డౌన్ లోడ్ చేసుకొని పిల్లలు చూడకుండా ఉండే వీడియో లు చూడడం ఆన్ లైన్ లో గేమ్ లు ఆడటం అలవాటు పడినారు అని వారు తెలిపారు.దీని ద్వారా లైంగిక దోపిడీ కి గురవడం కాకుండా ఫోన్ లో వచ్చే అనేక మెసేజ్ ల రెస్పాండ్ అవుతున్నారని వారు అన్నారు. వాటి దుష్పరిణామాలను తెలుసు కోక పోతే అనేక ప్రమాదాలకు గురవుతారని వారు తెలియజేశారు.అలాంటి సమస్యలు వచ్చినప్పుడు 100 కు గాని 1098 కి గాని 1930 కి గాని హెల్ప్ లైన్ నంబర్ కు ఫిర్యాదు చేసి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని వారు పిలుపు నిచ్చారు.అట్టి విషయాలని పోలీస్ లు గోప్యంగా ఉంచుతారు అని వారు తెలిపారు.సోషల్ మీడియా లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోకూడదు అని వారికీ మీ యొక్క వ్యక్తి గత సమాచారం ఇవ్వకూడదు అని చెట్టింగ్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవద్దు అని వారు ఈసందర్భంగా విద్యార్థులకు తెలిపారు..ఇక్కడ నేర్చుకున్న విషయాలు మీరు మరో పది మందికి తెలియజేయడము ద్వారా వారిని కూడా ఆన్ లైన్ మోసాలకు గురికాకుండా కాపాడ వారు అవుతారు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ విష్ణు ఎస్ ఐ సి ప్రతినిధి మల్లేష్ ఎన్ ఎ కె వాలంటీర్ తిరుపాల్ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..